**విలేకరులు కావలెను**

మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

వివరాలకు సంప్రదించండి

సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493



RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

సోమవారం, నవంబర్ 18 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 42


## జార్ఖండ్ ఖనిజ సంపదపై

# బిజెపి కన్ను



**రాంచి,నవంబర్ 17:** జార్ఖండ్ ప్రజలపై బిజెపికి ప్రేమ లేదని.. ఇక్కడి ఖనిజ సంపదపై కన్ను వేసిందని స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం సాయంత్రం ఆయన జారండ్ రాష్ట్రం బొకారో నియోజకవర్గంలోని శివండి, దుంది బజార్, ఆజాద్ నగర్ తదితర బ్లాక్‌లలో ఇండియా కూటమి పక్షాన ప్రచారం నిర్వహించారు. జారండ్ రాష్ట్రంలోని అపార ఖనిజ సంపదను అదానీ, అంబానీ లకు అప్పగించేందుకు బిజెపి యత్నిస్తోందని ఆరోపించారు. మీ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మీ సంపదను, వనరులను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఈ దేశ వనరులు, పంచాలని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలోనూ ఎన్నికల ముందు ఇదే ప్రధాన అస్త్రంగా ప్రచారం చేశామని, ఆ రాష్ట్ర ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం.. జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు, సంపద పంచేందుకు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్యాబినెట్లో తీర్మానం చేశామని, ఆ తర్వాత అసెంబ్లీలో ఏకగ్రీవంగా కుల గణనకు బిల్లు పాస్ చేయించామని.. ప్రస్తుతం తెలంగాణలో శరవేగంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోనూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. ఇక్కడి సంపద ఈ ప్రాంత వాసులకే పంచుతామని అందుకు ఇక్కడ కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపడతామని వివరాలు 2లో

## 'కాళేశ్వరం' లేకున్నా వరి దిగుబడి పెరిగింది: సీఎం



**హైదరాబాద్, నవంబర్ 17:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు తో సంబంధం లేకుండా ఈ ఘనత సాధించినట్లు చెప్పారు. దీంతో కాళేశ్వరం వల్లే వరి సాగు పెరిగిందన్న భారాస ప్రచారం పటాపంచలైందన్నారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అన్నదాత శ్రమ వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అత్యధిక దిగుబడి ఘనత సాధించేందుకు కారణమైన ప్రతి రైతుకు రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## లగచర్ల రైతులకు తెలంగాణ బీజేపీ పంగానామాలు : కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 17:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా కమలదళం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్రపై కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు.దోస్తును కాపాడేందుకు 'చీకటి' రాజకీయం, వారెవా తోడు దొంగల నాటకం అంటూ ఆరోపించారు.'కిషన్ రెడ్డి గారూ.. ఇప్పుడు మూసీ బాధితుల ఆక్రందనలు గుర్తొచ్చాయా? లగచర్ల ఘటన డైవర్షన్ కోసం కాదా మీ మూసీ నిద్ర? హైడ్రాను మొదట స్వాగతించింది మీరైతే.. బుల్డోజర్ లను అడ్డుకుంటామన్నది మేము! రేవంత్‌ను మొదట అభినందించింది మీరైతే.. మూసీ బాధితులకు భరోసానిచ్చింది మేము. అకస్మాత్తుగా మూసీ బాధితులు గుర్తుకు రావడానికి వెనుకున్న మతలబేంటి? ఎవరిని కాపాడటం కోసం? ఎవరిని ముంచడం కోసం? మరెవరిని వంచించడం కోసం? రేవంత్‌ను కాపాడటం కోసమే ఈ డైవర్షన్ డ్రామాలు. ) లగచర్ల రైతులకు తెలంగాణ బీజేపీ పంగానామాలు, మీ పాలి'ట్రిక్స్' ను గమనిస్తోంది తెలంగాణ.. ఆట కట్టిస్తుంది సరైన వేళ' అంటూ తీవ్ర విమర్శలు చేశారు.

## మేడారం జాతర, బతుకమ్మ పండుగపై కీలక వ్యాఖ్యలు



2లో

## భాజపాతో దోస్తీకి ఎన్‌పీపీ కటీఫ్..

### మణిపూర్‌లో హింసపై అమిత్ షా సమీక్ష



**మణిపుర్,నవంబర్ 17:** ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో మళ్లీ హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల సీఆర్‌పీఎఫ్ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మృతి చెందడం, ఈ క్రమంలోనే మైతెయ్ తెగకు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం తాజా ఉద్రిక్తతలకు కారణమయ్యాయి.ఈ పరిణామాల నడుమ మణిపుర్‌లో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. భాజపా ప్రభుత్వానికి ఎన్‌పీపీ మద్దతు ఉపసంహరించుకోగా.. అక్కడి తాజా పరిస్థితులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన.. రాష్ట్రంలో శాంతిస్థాపనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహారాష్ట్రలో తన ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకుని దిల్లీకి తిరిగి వచ్చిన వెంటనే కేంద్ర మంత్రి ఈ సమావేశాన్ని వివరాలు 2లో

## కేటీఆర్‌ను కాపాడేందుకే.. మూసీపై డ్రామా: మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 17:** భవిష్యత్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. సీఎం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించాలని కోరారు.గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమది బుల్డోజర్ ప్రభుత్వం కాదని.. ఆ తరహా ప్రభుత్వం యూపీలో ఉందని అన్నారు. మోదీ ఆదేశిస్తే.. యోగి పాటిస్తారని వ్యాఖ్యానించారు. లగచర్ల ఘటనలో కేటీఆర్ తప్పు బహిర్గతమైందన్నారు." కేటీఆర్‌ను కాపాడడానికే మూసీపై భాజపా, భారాసలు డ్రామాలాడుతున్నాయి. ప్రజల్లో వ్యతిరేకత భారాస నేతలు సృష్టించిన కట్టుకథ. అద్భుతంగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎందుకు వస్తుంది? మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్క రోజు నిద్రతో ఏం తెలుసుకున్నారో భాజపా నేతలు చెప్పాలి. ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవం ఆగదు. మూసీ పునరుజ్జీవంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తాం. సబర్మతిపై లేని అభ్యంతరం మూసీపై ఎందుకు? మార్పుకోసమే ప్రజలు అధికారం ఇచ్చారు. ఆ మార్పును చూపించబోతున్నాం. తెలంగాణ అభివృద్ధి విషయంలో మరో మాట లేదు. మూసీ పునరుజ్జీవంలో నష్టపోయిన వారిని ఆదుకుంటాం.భాజపా, భారాస రెండూ ఒకటే. ఒకరికొకరు సాయం చేసుకుంటున్నారు. కేటీఆర్‌పై వస్తున్న ఆరోపణలను పక్కదారి పట్టించడానికే భాజపా మూసీ నిద్ర నాటకమాడింది. మూసీ పునరుజ్జీవానికి సలహాలు, సూచనలు ఇస్తే తీసుకుంటాం. భారాస మాదిరిగా మాది నియంతృత్వ ప్రభుత్వం కాదు. హైదరాబాద్‌ను ప్రపంచ మహా నగరాల సరసన చేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర విజన్ ఉంది" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు: మంత్రి పొన్నం



**హైదరాబాద్, నవంబర్ 17:** తెలంగాణలో ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్టు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.దీని ద్వారా వినియోగదారులకు ఏడాదికి సుమారు రూ.లక్ష మిగులుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేపటి నుంచి కొత్త ఈవీ పాలసీ వస్తుందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవీ పాలసీ వివరాలను మంత్రి వెల్లడించారు."జీవో 41 ద్వారా తీసుకువచ్చిన ఈవీ పాలసీ 2026 వరకు ఉంటుంది. టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్‌పోర్టు బస్సులకు వందశాతం పన్ను మినహాయింపు. జంట నగరాల్లో ఈవీ బస్సులు తీసుకొస్తున్నాం. దిల్లీ మాదిరిగా హైదరాబాద్‌లో కాలుష్యం రాకుండా ఉండేందుకే ఈవీ పాలసీ తీసుకొచ్చాం. ప్రజలు విద్యుత్ వాహనాల కొనుగోలుపై దృష్టి పెట్టాలి" అని మంత్రి పొన్నం కోరారు.

## అధికార లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు



**తిరుపతి:నవంబర్ 17:**

ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఆయన స్వగ్రామం తిరుపతి జిల్లా నారా వారిపల్లెలో ప్రభు త్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, రామ్మూర్తి నాయుడి తనయుడు, సినీనటుడు నారా రోహిత్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తల్లిదండ్రుల అంతిమ సంస్కారాలు నిర్వహించిన చోటే రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు రామ్మూర్తినాయుడి పార్థివదేహానికి నివాళులర్పించారు. సినీనటుడు మోహన్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్ను మూసిన సంగతి తెలిసిందే.

## భాజపాతో దోస్తీకి ఎన్‌పీపీ కటీఫ్..

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. **మణిపుర్ సీఎం ఇంటిపై ఆందోళనకారుల దాడులు...** అంతకుముందు మణిపుర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తోపాటు ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపై నిరసనకారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఇళ్లల్లోకి చొరబడి ఫర్నిచర్, వాహనాలు, ఇతర సామగ్రిని తగలబెట్టారని పోలీసులు తెలిపారు. ఆందోళనకారులను అదుపుచేయడానికి భద్రత సిబ్బంది పలుచోట్ల బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఇంఫాల్‌లో అధికారులు కర్ఫ్యూ విధించారు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపుర్, ఇంఫాల్ ఈస్ట్‌లో ఇంటర్నెట్ సేవలనూ నిలిపివేశారు. రాష్ట్రంలోని పరిస్థితులపై అల్లర్లపై కేంద్ర హోంశాఖ ఇప్పటికే అప్రమత్తమైంది. హింసాత్మక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రత బలగాలకు ఆదేశాలు జారీ చేసింది. **మద్దతు ఉపసంహరించుకున్న ఎన్‌పీపీ...** భాజపా ఆధ్వర్యంలోని మణిపుర్ సర్కారుకు తమ మద్దతును ఉపసంహరించుకున్నట్లు నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) అధ్యక్షుడు, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా ప్రకటించారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల సంక్షోభాన్ని పరిష్కరించడంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. హింసాత్మక ఘటనల్లో అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి మా మద్దతును తక్షణమే ఉపసంహరించుకుంటున్నాం" అని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాకు రాసిన లేఖలో ఎన్‌పీపీ తెలిపింది. మణిపుర్ అసెంబ్లీలో మొత్తం 60 సీట్లు ఉండగా.. 53 స్థానాలతో ఎన్డీయే అధికారంలో ఉంది. ఇందులో ఎన్‌పీపీకి ఏడు సీట్లు ఉన్నాయి.

## మేడారం జాతర, బతుకమ్మ పండుగపై కీలక వ్యాఖ్యలు



**మహారాష్ట్ర,నవంబర్ 17:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదివారం బల్లార్‌పూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బల్లార్పూర్ ఒక మినీ భారతదేశమని.. ఇక్కడ అన్ని ప్రాంతాల ప్రజలు కలిసి ఉంటారని అన్నారు. మన బతుకమ్మ, మన సమ్మక్క సారక్క జాతర ఇక్కడ ఈ నేలపై జరుగుతుందని తెలిపారు. కొంతమంది హైదరాబాద్ నుంచి వచ్చి మన సమ్మక్క సారక్క జాతరను, బతుకమ్మను అపహాస్యం చేస్తారని ఆవేదన చెందారు. అన్ని మతాలను సమానంగా చూసే మన సనాతన ధర్మంపై దాడి జరిగితే తాను కచ్చితంగా బయటకు వస్తాను, పోరాడుతాను అని ప్రకటించారు.జనసేన పార్టీని బలంగా తీసుకెళ్లడంలో మహారాష్ట్ర స్ఫూర్తి కూడా ఉందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, బాలసాహెబ్ ఠాక్రే ఈ ఇద్దరి స్ఫూర్తి తో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. శతాబ్దాల ఎదురు చూపుల తర్వాత అయోధ్యలో రామమందిరం నిర్మించుకున్నామని అన్నారు. ఇది దేశ ప్రజల అదృష్టం అని చెప్పారు. ఆ ఆలయానికి తలుపులు ఇక్కడ టేకుతో తయారు అయ్యా యని అన్నారు. శివసేన – జనసేన రెండు కూడా సనాతన ధర్మ పరిరక్షణ కోసం పని చేసేవే అని స్పష్టం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ లేని భారతదేశాన్ని ఊహించుకోగలమా? ఒకవేళ ఆర్‌ఎస్‌ఎస్ లేకపోయి ఉంటే దేశం ఇంత బలంగా ఉండేదా? అని అన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో కీలక ముందడుగు

**మామునూరు:నవంబర్ 17:** వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో మరో ముందడుగు పడింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసింది.ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది.

# జార్ఖండ్ ఖనిజ సంపదపై బిజెపి కన్ను

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సంపద ఎవరి వద్ద ఉంది, ఉద్యోగాలు ఎవరికి వొచ్చాయి వంటి అన్ని వివరాలు తెలుస్తాయి అన్నారు. ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సైనికుడిగా, మీ అందరితో ఇక్కడ మాట్లాడడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను, జార?ండ్ రాష్ట్ర పార్టీకి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ధన్యవాదాలు అన్నారు. తాను 20 ఏళ్లకు పైగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేతగా , ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా వివిధ హోదాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. జార?ండ్ తరహాలోనే తెలంగాణ ప్రజలు మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకు కావాలని సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారని వివరించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని మొదట 10 సంవత్సరాల పాటు పాలించిన వారు రాష్ట్ర సంపద, వనరులను దోచుకున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు నాలుగు నెలలపాటు విరామం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా తాను మహా పాదయాత్ర నిర్వహించానని వివరించారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, సంపదను 10 ఏళ్లు పాలించిన వారు ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ వివరించానని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర సంపదను సామాన్యులకు పొందుతామని తెలిపాం, అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రిగా 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలు చేపట్టామని తెలిపారు. జార?ండ్ రాష్ట్రంలోనూ మహాకూటమి అధికారంలోకి రాగానే తెలంగాణ తరహాలో ఏడు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహాకూటమి అధికారులకు రావడం ఖాయం, చివరి రెండు రోజులు మహాకూటమి, నాయకులు కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా సమిష్టిగా ప్రచారం చేసి ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నిజాం అన్సారి, మహేష్ సింగ్, గులాబ్ హుస్సేన్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుట్ర రాజకీయాలు కాంగ్రెస్‌కు అలవాటు లేదు: దామోదర రాజనర్సింహా



**ఆందోల్:నవంబర్ 17:** తెలంగాణ రాష్ట్రం గత 10 ఏళ్లలో అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, రూ.50 వేల కోట్ల అప్పు తీర్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.అధికారంలోకి వచ్చి కనీసం 10 నెలలు కాకుండానే ప్రభుత్వంపై కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల్లో ఆయన మాట్లాడారు. "లగచర్లలో కలెక్టర్‌పై దాడికి పాల్పడి కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఉచ్చు బిగుసుకుంటుండటంతో కొంతమంది దిల్లీకి పోయారు.ఇవన్నీ కొంతమందికి పుట్టుకతో వచ్చిన బుద్ధులు.. కాంగ్రెస్‌కు అలవాటు లేదు. గూండాయిజాన్ని, రౌడీయిజాన్నీ రూపుమాపాలి. కాంగ్రెస్ కార్యకర్తలందరూ సంఘటితం కావాలి" అని దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు.

## మహారాష్ట్ర నుంచే ఆ విధానానికి చెక్ పడాలి



**నాందేడ్,నవంబర్ 17:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాందేడ్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి గెలవడం వలన, భవిష్యత్‌లో రాహుల్ గాంధీ పీఎం అయ్యేందుకు మార్గం సులువుగా ఉంటుందని అన్నారు. దేశ వ్యాప్తంగా కార్పొరేట్ పాలన పోవాలని, మహారాష్ట్ర నుంచే ఆ విధానానికి చెక్ పడాలని వివరించారు. పేదోళ్ల కడుపు కొట్టి, పెద్దోళ్లకు పెద్దపీఠ వేస్తున్న మోడీ, అమిత్?షాల బీజేపీని పాతరేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కాపాడాలంటే కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.గతంలో బీజేపీ ప్రజాస్వామ్యంలోని ప్రజల తీర్పును కించపరిచిందని, మహారాష్ట్రలో ప్రభుత్వాలను ఏ విధంగా కూల్చారో? మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. ప్రజల అభిప్రాయాలను తుంగలో తొక్కి, కార్పొరేట్ వ్యవస్థను పెంచేందుకు బీజేపీ ఏక్ నాథ్ షిండేలను తయారు చేసిందన్నారు. ఇప్పుడు ఏ రాష్ట్రంలోకి వెళ్లినా, ప్రభుత్వాలను కూల్చాలంటే ఏక్ నాథ్?షిండే రావాలని వ్యంగ్యంగా విమర్శలు చేస్తున్నారని వివరించారు. ఇది మహారాష్ట్రకు అగౌరవంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## తెలంగాణలో ఇద్దరు సీఎంలు: కేంద్రమంత్రి బండి సంజయ్

**సంగారెడ్డి:నవంబర్ 17:** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అమాయకంగా నటిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్టులు చేస్తామన్నారని చెప్పారు. భారాస నేతలు కాంగ్రెస్ హైకమాండ్‌ను కలవగానే కాళేశ్వరం కుంభకోణం ఎటు పోయిందో అని ఎద్దేవా చేశారు.'కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? ధరణిలో భారాస నేతలను అరెస్టు చేస్తామన్నారు. దీపావళి ముందు బాంబులు పేలుతాయన్నారు.. సంక్రాంతి కూడా రాబోతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్, భారాస కలిసి నాటకాలు చేస్తున్నాయి. తెలంగాణలో ఇద్దరు సీఎంలు ఉన్నారు.. ఒకరు రేవంత్‌రెడ్డి .. మరొకరు కేటీఆర్. ఫార్ములా–ఈ రేసింగ్‌లో కుంభకోణం జరిగినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. భాజపాను అడ్డుకోవడానికి భారాస, కాంగ్రెస్ డ్రామాలు చేస్తున్నాయి. భారాస విధ్వంసకర పార్టీ.. దాన్ని నిషేధించాలి. అలాంటి పార్టీ నేతలను నియంత్రించాల్సిన బాధ్యత సీఎందే. ఆయన అసమర్థత వల్లే భారాస నేతలు ఇలా వ్యవహరిస్తున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మళ్లీ ఢిల్లీకి కేటీఆర్.. హాట్ టాపిక్‌గా మారిన సడన్ టూర్



**హైదరాబాద్, నవంబర్ 17:** బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రేపు ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకిస్తున్న బాధిదులు, రైతులతో కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు చేయబోతున్నట్లు సమాచారం.కాగా, ఇప్పటికే రైతులు, ఫార్మా కంపెనీ బాధితులు ఢిల్లీ చేరుకున్నారు. రేపు సాయంత్రం కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి.. రైతులతో కలిసి స్వయంగా కమిషన్‌కు వెళ్లి కంప్లైంట్ చేయనున్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవలే లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకిస్తున్న రైతులు.. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన వికారాబాద్ కలెక్టర్‌పై, అధికారులపైన దాడికి పాల్పడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లో ఈ ఘటన జరుగడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే దాడికి కారణమైన పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపింది. అయితే తమపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారంటూ ఫార్మా బాధితులు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేయాలని ఫిక్స్ అయ్యారు. అంతేకాదు.. జాతీయ మానవహక్కుల కమిషన్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వంపైన, పోలీస్‌లపైన ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం లక్ష్యం: మంత్రులు సురేఖ, సీతక్క



**హనుమకొండ:నవంబర్ 17:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని తెలంగాణ మంత్రులు కొండా సురేఖ, సీతక్క అన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా హనుమకొండలో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం నిర్వహించే ఈ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. సభావేదికకు ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంగా పేరు పెట్టామన్నారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరు ఆరింటిలో ఐదు గ్యారంటీలను అమలు చేశామని కొండా సురేఖ చెప్పారు.

హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారన్నారు. వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. శతాబ్దాల తర్వాత కులగణన చేపడుతున్నామని.. ఇది సాధారణ విషయం కాదన్నారు. తెలంగాణ వేదికగా దీన్ని నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. రైతుల విషయంలోనూ తమ ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధితో ముందుకెళ్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం ఖజానాను దివాళా తీయించిన పరిస్థితుల్లో సీఎం రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారన్నారు.సీతక్క మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన ప్రగతి నివేదన సభ ఇది అని చెప్పారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా భవన్‌లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భారాస ప్రభుత్వం పదేళ్లలో 21 లక్షల మందికే రుణమాఫీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 23 లక్షల మందికి రుణమాఫీ చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా భారాస అడ్డుకుంటోందని ఆరోపించారు. భారాస, భాజపాకు రాజకీయాలు తప్ప ప్రజా సంక్షేమం పట్టదని ఆక్షేపించారు.

## భయానక పరిస్థితుల్లో మూసీ పరివాహక ప్రజలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 17:** పేదలపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతంలో రాత్రి బస చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.అక్కడి ప్రజలు భయానక పరిస్థితుల్లో ఉన్నారని చెప్పారు. సుమారు 10 మంది గుండె పోటుతో మృతి చెందారని తెలిపారు. ప్రజాపాలన అంటే ఇళ్లు కూలగొట్టడమా అని ప్రశ్నించారు. మూసీలోకి మురికి నీరు రాకూడదంటే రూ.వేల కోట్లు కావాలన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీకి.. కృష్ణా, గోదావరి జలాలు ఎలా తెస్తారో చెప్పాలన్నారు. ఇళ్లు కూల్చకుండా దీన్ని అభివృద్ధి చేయాలని కిషన్‌రెడ్డి చెప్పారు.**సుందరీకరణ అంటే ఇళ్లు కూల్చడం కాదు: ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి** మూసీ సుందరీకరణకు భాజపా వ్యతిరేకం కాదని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. కానీ ఇందు కోసమని చెప్పి పేదల ఇళ్లు కూలుస్తామంటే ఊరుకోమన్నారు.

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
సోమవారం, నవంబర్ 18 2024

### మూసీపై కాంగ్రెస్, బీజేపీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయి..

## ఎమ్మెల్సీ సుధీర్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్ :**బీజేపీ నేతల బస్తీ నిద్రపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మూసీపై కాంగ్రెస్, బీజేపీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు. రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని అన్నారు. మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్‌పై ప్రకటన ఏదని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు చెక్ పెట్టాలని రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారని మండిపడ్డారు.మూసీ ప్రాజెక్టుకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని తెలిపారు. పేదల ఇళ్లు కూల్చుతామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. 25వేల కోట్లతో చేసే ప్రాజెక్టు లక్షన్నర కోట్లకు ఎలా పెరిగిందని సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం చేయాల్సింది కూల్చుతుందని అన్నారు.

## భారత్ అరుదైన ఘనత.. హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతం



**హైదరాబాద్ :**హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి డీఆర్‌డీవో ఈ క్షిపణిని ఆదివారం ఉదయం విజయవంతంగా పరీక్షించింది. ఇది 1500 కిలోమీటర్లకు మించిన వివిధ పే లోడ్లను సునాయాసంగా లక్ష్యానికి తీసుకెళ్ల గలదు. ఈ విషయాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు.దీర్ఘ శ్రేణి హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించడంతో భారత్ ఓ పెద్ద మైలు రాయిని దాటిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంతో అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని సాధించిన అతి కొద్ది దేశఋాల జాబితాలో భారత్ కూడా చేరినట్లయ్యిందని వెల్లడించారు. ఈ మేరకు హైపర్ సోనిక్ క్షిపణి పరీక్షకు సంబంధించిన వీడియోను తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు.

## ఖమ్మం మెడికల్ కాలేజీలో అమానుషం.. మెడికోకు గుండు కొట్టించిన అసిస్టెంట్ ప్రొఫెసర్




**హైదరాబాద్ :**ఖమ్మం జిల్లా మెడికల్ కాలేజీలో అమానుషం జరిగింది. చైనీస్ కటింగ్ చేయించుకున్నాడని ఫస్టియర్ స్టూడెంట్‌కు ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుండు కొట్టించాడు. ఈ నెల 12వ తేదీన జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై రహస్యంగా విచారణ మొదలుపెట్టిన ఉన్నతాధికారులు సదరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను యాంటీ ర్యాగింగ్ కమిటీ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి కూడా తప్పించడం గమనార్హం.వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫస్టియర్‌లో చేరాడు. కాలేజీ హాస్టల్‌లో ఉంటున్న అతను ఈ నెల 12వ తేదీ రాత్రి చైనీస్ స్టైల్‌లో హెయిర్ కటింగ్ చేయించుకుని వచ్చాడు. సెకండియర్ విద్యార్థులు అది చూసి బాగోలేదని చెప్పడంతో.. మళ్లీ వెళ్లి డిఫరెంట్ స్టైల్‌లో కటింగ్ చేయించుకున్నాడు. ఆ విద్యార్థి హాస్టల్‌కు వచ్చేసరికి యాంటీ ర్యాగింగ్ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ రెహమాన్ అక్కడకు వచ్చాడు.విషయం తెలుసుకున్న సదరు ప్రొఫెసర్ రెహమాన్ సీనియర్లను మందలించాల్సింది పోయి.. బాధితుడిపైనే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు కటింగ్ చేయించుకుంటావా అంటూ దగ్గరలోని సెలూన్‌కు తీసుకెళ్లి గుండు కొట్టించాడు. దీంతో మనస్తాపం చెందిన విద్యార్థి ఈ నెల 13న ప్రిన్సిపల్ రాజేశ్వరరావుకు ఫిర్యాదుచేశారు.విద్యార్థి ఫిర్యాదుపై స్పందించిన ప్రిన్సిపల్ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ రెహమాన్‌ను విధుల్లో నుంచి తప్పించారు. ఈ ఉదంతంపై ప్రత్యేక కమిటీని నియమించి రహస్యంగా విచారణ చేయిస్తున్నారు. తాజాగా ఈ విషయం బయటకు పొక్కడంతో ప్రిన్సిపల్ స్పందించారు. నలుగురు సభ్యులతో కమిటీ వేసిన మాట వాస్తవమేనని.. నివేదికను తొందరలోనే డీఎంఈకి పంపిస్తామని తెలిపారు.

## ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇంటిపై బాంబుల దాడి



**హైదరాబాద్ :**ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇంటిపై బాంబు దాడి జరిగింది. సిజేరియా పట్టణంలోని నెతన్యాహు ఇంటిపై రెండు ఫ్లాష్ బాంబులతో దాడి జరగడంతో భారీ స్థాయిలో మంటలు చెలరేగాయి. ఘటన సమయంలో నెతన్యాహు, ఆయన కుటుంసభ్యులు ఇంట్లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది .ప్రధాని నివాసంపై జరిగిన దాడిలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేవని అధికారులు వెల్లడించారు. ఈ బాంబు దాడులను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రభుత్వం పేర్కొంది. దీనిపై త్వరితగతిన దర్యాప్తు చేయాలని ఆ దేశ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ ఆదేశాలు జారీ చేశారు. నెతన్యాహును రెచ్చగొట్టడం మంచిది కాదని హెచ్చరించారు. ఈ దాడిపై న్యాయశాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని టెలీఅవీవ్ రక్షణ మంత్రి కాట్జ్ ఎక్స్‌లో కోరారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్‌అఫీసియో సభ్యుడిగా ఈవో ప్రమాణం



**తిరుమల :** టీటీడీఈవో శ్యామలరావు టీటీడీ ఎక్స్‌అఫీసియో సభ్యుడిగాఆదివారం ప్రమాణం చేశారు. తిరుమలలోని బంగారు వాకిలి వద్ద అదనపు ఈవో ప్రమాణం ఆయనతో స్వీకారం చేయించారు. అనంతరం ఈవోకు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

ఈవో మాట్లాడుతూ ఎక్స్‌అఫీసియో సభ్యుడిగా అవకాశమిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన ఐదునెలల్లో టీటీడీలో అనేక మార్పులు చేశామని వివరించారు.

# మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ

**(మెదక్ ప్రతినిధి)నవంబర్,17, మెదక్ టుడే న్యూస్:**

టిజిపిఎస్సి నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను ఆయన అనుసరించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను ఆదివారం పరిశీలించారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 19 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష. పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3 సబ్జెక్ట్ ల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే 18వ తేదీన ఉదయం ఒకపరీక్ష ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.5,867 అభ్యర్థులకు గాను



గ్రూప్ - 03 పరీక్షలకు ఈరోజు ఉదయం 3,187 హాజరు కాగా 2,680 మంది అనివార్య కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని,54.32%నమోదయిందని తెలిపారు.5,867 అభ్యర్థులకు గానుగ్రూప్ - 03 పరీక్షలకు ఈరోజు మధ్యాహ్నం 3,184 హాజరు కాగా 2,683 మంది అనివార్య కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని,54.27%నమోదయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి.

# డిజిటల్ అరెస్టుకు.. మీరే వారెంట్!



**హైదరాబాద్ :**అర్జున్ ఫోన్ రింగ్ అయింది. చూస్తే ఓ ప్రముఖ కొరియర్ సర్వీసు. 'నేనేం ఆర్డర్ పెట్టలేదే!!!' అనుకుంటూనే ఫోన్ లిఫ్ట్ చేశాడు. అవతల వైపు వ్యక్తి చాలా ప్రొఫెషనల్‌గా 'నేను మాట్లా డుతున్నది అర్జున్‌తోనేనా?' అని అడిగాడు. 'అవును చెప్పండి' అన్నాడు అర్జున్. అవతలి వ్యక్తి 'మీ పేరు మీద ఓ పార్సిల్ వచ్చింది. కానీ, ఆ కొరియర్ అనుమానాస్పదంగా అనిపిం చింది. చూస్తే దాంట్లో డ్రగ్స్ ఉన్నాయ్? దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం. మీరేదైనా చెప్పాలనుకుంటే పోలీసులతో మాట్లాడండి. మీ కాల్‌ని మేం పోలీసులకు ట్రాన్స్‌ఫర్ చేస్తు న్నాం' అన్నాడు. ఆ మాటలు వినగానే అర్జున్ ఒళ్లంతా చెమ టలు పట్టాయి. అంతలోనే 'టూ టౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పె క్టర్ రణ్‌వీర్‌ను మాట్లాడుతున్నా. మత్తు పదార్థాల స్మగ్లి ంగ్ నేరానికి పాల్పడినందుకు గానూ.. మీపై యాక్షన్ తీసుక ుంటున్నాం' అన్న మాటలు వినిపించాయి. అర్జున్‌కి కాళ్ల కింద భూమి అదిరినట్టు అనిపించింది.రెండు నిమిషాలు మౌనంగా ఉండిపోయిన అర్జున్.. కాస్త తేరుకుని 'నాకేం తెలియదు..' బాగా బతిమాలుతున్నట్టుగా అన్నాడు. అవతలి వ్యక్తి ఇంకా గంభీరంగా.. 'ఈ అడ్రస్ నీదేగా?' అని.. టపటపా అడ్రస్ చది వాడు. 'మర్యాదగా నువ్వు మాతో సహకరిస్తే సరి! లేదంటే వెంటనే అరెస్ట్ చేయాల్సి ఉంటుంది' అన్నాడు. అర్జున్ బెంబేలె త్తిపోయాడు. కంగారులో అతని మాటలు తడబడసాగాయి. అర్జున్ భయపడుతున్నాడని అవతలి వ్యక్తికి అర్థమైంది. అతన్నుంచి తనకు కావాల్సిన వివరాలన్నీ అడగడం మొదల ుపెట్టాడు. అన్నిటికీ సమాధానం చెబుతూ పోయాడు అర్జున్. 'మాతో ఇలా సహకరిస్తే.. ఈ కేసు నుంచి నిన్ను తప్పిస్తా! లేదంటే ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది' అని కఠినంగా అన్నాడు. కస్టమ్స్ వాళ్లు వేసిన ఫైన్, కోర్టు ఫీజులు అంటూ రూ.10 లక్షలు డిమాండ్ చేశాడా వ్యక్తి. కంగారులో కేసు నుంచి బయటపడితే చాలు అనుకొని అడిగిన మొత్తం ట్రాన్స్‌ఫర్ చేశాడు అర్జున్. 'వెరీ గుడ్! నువ్వు సేఫ్. మళ్లీ కాల్ చేస్తాను' అని ఆ వ్యక్తి ఫోన్ పెట్టేశాడు. తర్వాత నో కాల్, నో కేస్! అర్జున్ అరెస్ట్ సంగతేంటని ఆరా తీస్తే.. 'డిజిటల్ అరెస్ట్ స్కామ్' అని తెలిసింది. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ.. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేరాలలో డిజిటల్ అరెస్ట్ స్కామ్ ఒకటి. వీరి లక్ష్యం ఒకటే.. అయితే డబ్బు లేదంటే బాధితుల వ్యక్తిగత వివరాలు దోచుకోవడం. స్కామర్ల మాయమాటలు నమ్మితే.. మీ డిజిటల్ అరెస్ట్‌కు మీరే వారెంట్ ఇచ్చినట్టు అవుతుంది.బాధితుణ్ని రక్షిస్తామంటూనే.. అతని బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలు తీసుకుంటారు. కొన్నిసార్లు బాధితుడి నుంచి వాళ్లు అడిగిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు. క్రిప్టోకరెన్సీ రూపంలోనూ వసూలు చేస్తారు.ఏంటీ డిజిటల్ అరెస్ట్..ఈ డిజిటల్ అరెస్ట్ దశల వారీగా సాగుతుంది. మొదటిది.. సంప్రదింపుల ఘట్టం బాధితుడికి కాల్ చేసి.. ఫెడెక్స్, డీహెచ్ఎల్.. వంటి ప్రముఖ కొరియర్ కంపెనీల నుంచి మాట్లాడుతున్నట్టు నమ్మిస్తారు. పార్సిల్‌లో అనుమాన ాస్పదమైనవి ఉన్నట్టు భయపెడతారు. ఈ కాల్స్ చాలావరకు ఆటోమేటెడ్‌వే ఉంటాయి. నంబర్స్ ప్రెస్ చేయడం ద్వారానే సంభాషణ సాగుతుంది. పోలీసులకు కాల్ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం అనడంతో మొదటి దశ ముగుస్తుంది. రెండోది భయపెట్టడం ఆందోళనలో ఉన్న బాధితుడిని ఓ నకిలీ పోలీసు భయపెడతాడు. స్మగ్లింగ్, నల్లడబ్బు లాంటి నేరాలతో లింక్ పెడతారు. బాధితుడి వివరాలు తెలుసుకుంటూ.. ఉచ్చు మరింత బిగిస్తారు. తర్వాత మూడో ఘట్టంలో బాధితుడిని మానసికంగా ఒత్తిడికి గురిచేస్తారు. తమకు సహకరించకపోతే అరెస్టు చేస్తామని బెదిరిస్తారు. కుటుంబసభ్యులు, స్నేహితులతో ఈ విషయం గురించి మాట్లాడవద్దని హెచ్చరించి వారిని ఒంటరిని చేస్తారు. ఆ తర్వాత చివరి ఘట్టమైన ఆర్థిక దోపిడీకి పాల్పడతారు. బాధితుణ్ని రక్షిస్తామంటూనే.. అతని బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలు తీసుకుంటారు. కొన్నిసార్లు బాధితుడి నుంచి వాళ్లు అడిగిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు. క్రిప్టోకరెన్సీ రూపంలోనూ వసూలు చేస్తారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు..ఈ డిజిటల్ యుగంలో అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ తరహా మోసానికి గురైతే, వెంటనే తగు చర్యలు తీసుకోండి.1. గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేస్తే వారిని గుడ్డిగా నమ్మొద్దు. పరిచయం లేని వ్యక్తులు మాట కలిపితే.. వెంటనే ఫోన్ కట్ చేయాలి. లేదంటే.. అవతలి వ్యక్తి పన్నిన ఉచ్చులో మీరు చిక్కుకునే ప్రమాదం ఉంది.2. స్కామ్ కాల్ అనిపిస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అందుకు సైబర్ పోర్టల్ ఉంది. అలాగే, 1930కి కాల్ చేయొచ్చు.3. మీరేదైనా సైబర్ మోసాల్లో ఇరుక్కున్నారని అనుమానం వస్తే.. వెంటనే మీ బ్యాంకులను సంప్రదించండి. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయాల్సిందిగా కోరండి.4. సోషల్ మీడియా అకౌంట్లను సురక్షితం చేసుకోండి. పాస్‌వర్డ్ ఎప్పటికప్పుడు మార్చడంతోపాటు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ఎనేబుల్ చేసుకోండి.5. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్‌లో డబ్బులు, బ్యాంకు ఖాతాల సమాచారం అడగరు. అలా అడిగారంటే ఫేక్ అని గుర్తించండి.6. మీ వ్యక్తిగత సమాచారాన్ని భద్రం చేసుకోండి. అందుకు తగిన సైబర్ సెక్యూరిటీ టూల్స్, టెక్నిక్స్ ఉపయోగించండి.

## ఇంట్లోనే ఇలా ఆయిల్‌ను తయారు చేసి జుట్టుకు వాడితే.. వద్దన్నా పెరుగుతూనే ఉంటుంది..!

**హైదరాబాద్ :** మహిళలు తమ జుట్టును అందంగా, ఆరోగ్యంగా ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు. జుట్టు బలహీనంగా, చిట్లిపోయి ఉంటే ఎవరికీ తృప్తిగా ఉండదు. కనుక శిరోజాలను కాంతివంతంగా, అందంగా కనిపించేలా అనేక చిట్కాలను పాటిస్తుంటారు. మహిళలు తమ జుట్టు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పొడవుగా పెరగాలని కూడా కోరుకుంటారు. కానీ చాలా మందిని జుట్టు రాలే సమస్య ఇబ్బందులకు గురి చేస్తుంటుంది. అయితే ఈ సమస్య నుంచి బయట పడేందుకు ఖరీదైన చికిత్సలను ఉపయోగించాల్సిన పనిలేదు. ఖరీదైన క్రీములు, ఆయిల్స్‌ను కూడా వాడాల్సిన పనిలేదు. ఇంట్లోనే సహజసిద్ధంగా ఓ ఆయిల్‌ను తయారు చేసి వాడవచ్చు. దీంతో జుట్టు రాలడం తగ్గడంతోపాటు ఇతర జుట్టు సమస్యలు కూడా పోతాయి.నాచురల్ ఆయిల్..

మీరు మీ ఇంట్లో లభించే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలతోనే ఆయిల్‌ను తయారు చేయవచ్చు. దీన్ని రోజువారి దినచర్యలో



భాగంగా ఉపయోగించవచ్చు. దీంతో జుట్టు సమస్యలు తగ్గుతాయి. మీరు షాంపూ వాడిన ప్రతిసారి జుట్టుకు ఆయిల్ రాయాల్సి ఉంటుంది. దీంతో జుట్టు సమస్యలు రావు. ఇప్పుడు చెప్పబోయే సహజసిద్ధమైన పదార్థాలు చాలా శక్తివంతమైనవి. కానీ వీటితో ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ప్రస్తుత తరుణంలో చాలా మంది జుట్టు రాలే సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జుట్టును పొడవుగా పెరగాలని కూడా కోరుకుంటున్నారు. కనుక ఈ చిట్కాను పాటిస్తే ఈ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. ఇక హెయిర్ ఆయిల్‌ను ఎలా తయారు చేయాలి, అందుకు కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఏమేం కావాలి..?ఇంట్లోనే మీరు హెయిర్ ఆయిల్‌ను తయారు చేసేందుకు గాను కొద్దిగా బెల్లం, 300 గ్రాముల కొబ్బరినూనె, నాలుగు టేబుల్ స్పూన్ల మెంతులు, గుప్పెడు కరివేపాకులు, 3 టేబుల్ స్పూన్ల రోజ్ మేరీ ఆకులు అన్నింటినీ తీసుకోవాలి. మీ జుట్టుకు ఈ అన్ని రకాల ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. వీటితో తయారు చేసే ఆయిల్ చుండ్రును కూడా తగ్గిస్తుంది. జుట్టు రాలడం ఆగుతుంది. జుట్టు పొడవుగా పెరిగి ఒత్తుగా మారుతుంది. ఈ ఆయిల్‌ను ఇలా తయారు చేయాలి.తయారీ ఇలా..ముందుగా ఒక పాత్ర తీసుకుని స్టవ్‌పై పెట్టి స్టవ్‌ను వెలిగించాలి. అనంతరం అందులో కొబ్బరినూనె వేయాలి. తరువాత రోజ్‌మేరీ ఆకులు, కరివేపాకులు, మెంతులు, బెల్లం వేసి బాగా మరిగించాలి.

## రేషన్ కార్డుదారులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ వివరాల మార్పు, చేర్పులకు అవకాశం

**హైదరాబాద్ :**తెలంగాణ సర్కార్ రేషన్ కార్డు వివరాల మార్పు చేర్పులపై కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యుల్లో కొత్త వారి పేర్లు జోడించడం, మరణించిన వృద్ధుల పేర్లు తొలగించడం... మార్పులకు మీ-సేవా కేంద్రాల్లో అవకాశం కల్పించారు.


రేషన్ కార్డుదారులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్- వివరాల మార్పు, చేర్పులకు అవకాశం

తెలంగాణలో గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదు. దీంతో రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం లేకపోయింది. కుటుంబాల్లో వృద్ధుల మరణాలు, పెళ్లిల్లు, పిల్లలు జన్మించడం ఇలా ఎన్నో మార్పులు జరిగాయి. ఇలాంటి సందర్భాల్లో కొత్త పేర్లు చేర్చేందుకు, అవసరంలేని పేర్లు తొలగించేందుకు ఇన్నిరోజులు ఎలాంటి అవకాశం లేకపోయింది. రేషన్ కార్డుల్లో మార్పు చేర్పులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవకాశం కల్పించింది.రేషన్ కార్డుదారులు తమ వివరాలు మార్చుకునేందుకు మీ-సేవా కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. మీ దగ్గర్లోని మీ-సేవా కేంద్రానికి వెళ్లి.. ఎవరి వివరాలు జోడించాలో, మార్పు చేయాలో వారికి సంబంధించిన గుర్తింపుకార్డులు, అవసరమైన పత్రాలు, ఫొటో తీసుకుని మీ సేవా కేంద్రానికి వెళ్లాలి. రేషన్ కార్డులో భార్య పేరును యాడ్ చేయాలనుకుంటే.. ఆమె ఫొటో, గుర్తింపు కార్డుతో పాటు మ్యారేజ్ సర్టిఫికెట్ తీసుకుని మీ-సేవా కేంద్రాన్ని సంప్రదించాలి. పిల్లల పేర్లు చేర్చాలనుకున్నా, ఆ పిల్లల గుర్తింపు కార్డులు, ఫొటోలతో పాటు బర్త్



సర్టిఫికెట్లు కావాలి. రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు సంబంధించి...అవసరమైన పత్రాలు ఆపరేటర్లు స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.మీ-సేవా కేంద్రాల ద్వారా అప్ లోడ్ చేసిన మీ వివరాలు పౌర సరఫరాల శాఖకు చేరుతాయి. ఈ వివరాలను అధికారులు పరిశీలించి మార్పులను ఆమోదిస్తారు. ఈ ప్రక్రియకు సుమారు 7 పని దినాలు పట్టే అవకాశం ఉంది. మీ-సేవా కేంద్రం వద్ద ఇచ్చే అప్లికేషన్ నెంబర్ ద్వారా మీ రేషన్ కార్డు స్టేటస్ ను సివిల్ సప్లైస్ అధికారిక వెబ్‌సైట్ చెక్ చేసుకోవచ్చు. రేషన్ కార్డులో మార్పులు జరిగితే మీ మొబైల్‌కి సందేశం వస్తుంది. ఒకవేళ మెసేజ్ రాకపోయినా ఆహార భద్రతా కార్డులో వివరాలు అప్డేట్ అవుతాయి.

# కృత్రిమ గర్భం నిజంగా వరమేనా? దీనివల్ల వచ్చే సమస్యలేంటి?



**హైదరాబాద్ :**కొన్ని ఆలోచనలు అసాధ్యం అనిపిస్తాయి. వాటిని వింటేనే ఒళ్లుజలదరిస్తుంది. కావాలంటే ఈ ప్రకటన చదవండి– 'మీకు సం తానం లేదని విసిగిపోయారా! ఎలాంటి నొప్పి లేకుండా పిల్లల్ని కనాలని అనుకుంటున్నారా? అందమైన, తెలివైన బిడ్డ కావా లని కోరుకుంటున్నారా? అయితే మమ్మల్ని సంప్రదించండి. 9 నెలల్లో పండంటి బిడ్డను అందిస్తాం. ఫోన్ ద్వారా నిరంతరం మీ శిశువు ఎదుగుదలను చూసుకునే వెసులుబాటు కూడా కలదు. ఈఎమ్ఐ సౌకర్యం కూడా ఉంది'. ఆశ్చర్యం, కోపం, అనుమానం లాంటి ఉద్వేగాలను కలిగించే ప్రకటన కదా ఇది! కాస్త నాటకీయంగా తోచినా, ఓ పదేండ్లలో ఇలాంటి మాటలు వినేందుకు సిద్ధమైపోండి. ఎందుకంటే కృత్రిమ గర్భధారణ అనూహ్యమైన మజిలీలను చేరుకోనుంది. ఆ దారిలో ఎన్నో సవాళ్లనూ ఎదుర్కోబోతున్నది.అదే కనుక జరిగితేనవ జాతి ఇప్పటివరకూ చూసిన అత్యద్భుత ఆవిష్కరణ ఇదే కావచ్చు! లేదా సమాజపు తీరునే మార్చేసే మజిలీగానూ మారవచ్చు!! ఇంతకీ ఏమిటీ కృత్రిమ గర్భం, అందులో ప్రయోగాలు ఎంత వరకు వచ్చాయి, వాటిని అమలు చేయడం సాధ్యమేనా, ఇక సవాళ్ల సంగతేంటిలాంటి ప్రశ్నలన్నింటికీ జవాబు తెలుసుకునే ప్రయత్నమిది.గతఏడాది అమెరికాలోని ఆహార వైద్య విభాగం ఓ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. నెలలు నిండ కుండా పుట్టే పిల్లల్ని రక్షించేందుకు మార్గాలను అన్వేషించడమే దీని ఉద్దేశం. ఇప్పటివరకూ వెలుతురు, వేడి, ప్రాణవా యువులను అందించే ఇంక్యుబేటర్లలో ఉంచడమే ఏకైక పరిష్కారంగా ఉండేది. కానీ, అది తాత్కాలికం మాత్రమే, పరిమితులు అపరిమితం! అలా కాకుండా పిండం వారాల తరబడి తల్లి గర్భం వెలుపలే తగిన పోషకాలు అందుకుంటూ బలపడేందుకు ఎలాంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయి అన్నదే అక్కడి చర్చ.అందుకు 'బయో బ్యాగ్' అనే జవాబు వినిపిం చింది. ఈ పరికరంలో ఉమ్మనీరు లాంటి ద్రవం ఉంటుంది. అందులో తేలుతూ ఉండే శిశువుకి, తన బొడ్డుతాడు ద్వారా ప్రాణవాయువుని, పోషకాలను అందిస్తారు. ఈ బయో బ్యాగ్ సూత్రం ఆధారంగానే ఫిలడెల్ఫియా పరిశోధకులు అనే పరికరాన్ని రూపొందించారు. 300 గొర్రెపిల్లల మీద దీన్ని విజయవంతంగా ప్రయోగించారు కూడా! ఆస్ట్రేలియా, జపాన్ లాంటి దేశాల్లోనూ ఈ తరహా ప్రయోగాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి.ఈ ప్రయోగాలు చివరి దశకు చేరుకుంటే కనుక పిండాన్ని ఆరు నెలల వయసులోనే బయటకు తీయాల్సి వచ్చినా, దాని ఎదుగుదలలో ఎలాంటి అడ్డంకీ లేకుండా చూసుకోవచ్చు. ఇది కేవలం నెలలు నిండకుండా పుట్టే పిల్లలకు మాత్రమే ఎందుకు పరిమితం చేయాలి? అసలు ఇందులోనే పిల్లల్ని పెంచితే ఎలా ఉంటుంది అనే దిశగానూ ప్రయోగాలు జరుగుతున్నాయి.ఆలోచన కొత్తేమీ కాదు!తల్లి గర్భం బయటే శిశువు అన్న ఆలోచన కొత్తేమీ కాదు. పురాణాల్లో సైతం అలాంటి నేపథ్యాలు కనిపిస్తాయి. ఇప్పటి కాలంలో అయితే హాల్డేన్ అనే శాస్త్రవేత్త 1923లో దీని గురించి చర్చించడమే కాకుండా ఈ ప్రక్రియకు 'ఎక్టోజెనెసిస్' అనే పేరు పెట్టారు. అప్పట్లో అందరూ పరిశోధనల కోసం ఇండియా నుంచి పాశ్చాత్య దేశాలకు వెళ్తేహాల్డేన్ లండన్ నుంచి ఇండియాకు వచ్చి స్థిరపడటం విశేషం. జన్యువులు, పునరుత్పత్తి, వ్యాధులు లాంటి ఎన్నో అంశాల మీద ఆయన అద్భుతమైన రీసెర్చ్ చేశారు.1950ల నాటికి ఈ 'ఎక్టోజెనెసిస్' ఆలోచన ఓ ఆశగా మారింది. తల్లి కడుపులో శిశువుకు తగిన పోషకాలూ ప్రాణవాయువూ చేరాలి. ఉష్ణోగ్రత తగినంత ఉండాలి. ఎలాంటి ఇన్ఫెక్షన్లూ సోకకూడదు. వ్యర్థాలు బయటకు వెళ్లిపోవాలి. హార్మోన్లు అందాలి! ఓ హీటరు, డయాలసిస్ యంత్రం, ద్రవం నిండిన ట్యాంకువీటితో ఆ వాతావరణాన్ని సృష్టిస్తే ఎలా ఉంటుంది అన్న ఆలోచన వచ్చింది గ్రీన్‌బర్గ్ అనే శాస్త్రవేత్తకు. అందుకు అనుగుణంగా ఓ పరికరాన్ని సృష్టించి పేటెంట్ కూడా అందుకున్నాడు. కానీ, ఇవన్నీ కూడా ఆచరణలో తేలిపోయాయి. టెస్ట్ ట్యూబ్ బేబీ అనే ప్రక్రియ వచ్చేదాకా కృత్రిమ గర్భం అనే మాట సిద్ధాంత స్థాయిలోనే ఉండిపోయింది.ఓ భారతీయుడి ప్రతిభ!ఒక ప్రయోగశాలలో అండాన్ని, వీర్యకణాన్నీ కలపడం! అది ఫలదీకరణం అయిన తర్వాత గర్భంలోకి ప్రవేశపెట్టడం. సామాన్య భాషలో టెస్ట్ ట్యూబ్ బేబీగా చెప్పుకొనే ఈ  అన్నది కృత్రిమ గర్భధారణ ఆలోచనలోనే తొలి విజయం. ఈ ప్రయోగానికి ఆద్యుడిగా రాబర్ట్ ఎడ్వర్డ్స్ అనే ఇంగ్లండ్ శాస్త్రవేత్తకు నోబెల్ బహుమతి దక్కింది. ఆ దేశం సర్ బిరుదుతో గౌరవించుకుంది. ఆ ప్రక్రియ ద్వారా ఆయన సృష్టించిన లూయిస్ బ్రౌన్ అనే పాప లోకంలోనే తొలి టెస్ట్ ట్యూబ్ బేబీగా సంచలనం సృష్టించింది.ఇప్పుడు ఇందుకు సమాంతరమైన మరో కథ వినండి! పశ్చిమ బెంగాల్‌కు చెందిన సుభాష్ ముఖర్జీ పునరుత్పత్తి మీద రెండు డాక్టరేట్లు సాధించారు. పిల్లలు, కుటుంబ నియంత్రణ లాంటి విషయాల చుట్టూ ఎన్నో అపోహలు, మూఢనమ్మకాలు కమ్ముకున్న సమయంలో కృత్రిమ గర్భధారణ గురించి ఆలోచించారు. సంతానలేమి ఓ శాపం కాకూడదనే లక్ష్యంతో పరిశోధించారు. అరకొర వసతులతో రిఫ్రిజిరేటర్ లాంటి పరికరాలతోనే (ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్)ని సాధించారు. తరచూ ఏర్పడే విద్యుత్ కోతల మధ్య ఆ ఫ్రిడ్జ్ కూడా సరిగా పనిచేసేది కాదు.ఓవైపు శాస్త్ర ప్రపంచంలో రాజకీయాలు, మరోవైపు ఎలాంటి సహకారం అందించని సాటి పరిశోధకుల మధ్యే దేశంలోనే తొలి టెస్ట్ ట్యూబ్ బేబీని సృష్టించారు. ఇందుకోసం ఆయన పాటించిన సూత్రాలు రాబర్ట్ ఎడ్వర్డ్స్ విధానాలకు భిన్నంగా ఉండటం విశేషం. బహుశా సుభాష్‌కు తగినన్ని వసతులు అంది ఉంటే లోకంలోనే తొలి టెస్ట్ ట్యూబ్ బేబీని సృష్టించేవారేమో! ఇంత జరిగినా తోటి శాస్త్రవేత్తల, అధికారుల తీరు మారలేదు. తనను వెంటాడి, వేధించి, అవమానించారు.తన పరిశోధనలను ప్రపంచంతో పంచుకునేందుకు కూడా అనుమతించలేదు. అడుగడుగునా అడ్డంకులతో సుభాష్ గుండె బలహీనపడింది, మనసు గాయపడింది. 50 ఏండ్ల వయసులో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. తన జీవితం ఆధారంగా రూపొందిన 'ఏక్ డాక్టర్ కీ మౌత్' చూసి తీరాల్సిన చిత్రం. ఈర్ష్యాద్వేషాలు, తాత్కాలిక రాజకీయాలు దేశానికి ఎంత చేటు చేస్తాయో హెచ్చరించే కథ ఇది. అయితే సుభాష్ లాంటి వారి స్ఫూర్తితో పూర్తిస్థాయి కృత్రిమ గర్భాన్ని సృష్టించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి.ఏం జరగబోతున్నది?ఫలదీకరణం చెందిన అండాన్ని తల్లి కడుపులోనో లేదా మరో మహిళ కడుపులోనో (సరోగసీ) ప్రవేశపెట్టడమే ఇంతవరకూ జరిగింది. లాంటి పరికరాలతో సగం నెలలు బయటే ఉండే వెసులుబాటూ మొదలవబోతున్నది. కానీ పిండాన్ని పూర్తిగా ఒక పెట్టెలో ఎదిగేలా చేయడం ఇంకా ఆలోచన దశలోనే ఉంది. దాన్ని సాధించాలంటే చాలా నిబంధనలను దాటాలి. నైతికంగా తలెత్తే ప్రశ్నలకు, చట్టపరంగా ఎదురయ్యే సవాళ్లకు జవాబు చెప్పాలి. కుటుంబ నియంత్రణ నుంచీ క్లోనింగ్ వరకు సంతానోత్పత్తికి చెందిన ఏ అంశానికైనా ఇలాంటి తీరతాయి.

# ములుగు జిల్లా జంగాలపల్లిలో దెయ్యం భయం.. 2 నెలల్లో 20 మంది మృతి!

**హైదరాబాద్ :** అది ప్రశాంతమైన గ్రామం. చుట్టూ పచ్చని చెట్లు, పంట పొలాలతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఏం జరిగిందో ఏమో.. అలాంటి గ్రామంలో కేవలం 2 నెలల్లోనే 20 మంది చనిపోయారు. దీంతో ఆ గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జంగాలపల్లిలో దెయ్యం భయంములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి దెయ్యం భయం పట్టుకుంది. దీంతో గ్రామస్తులు వణికిపోతున్నారు. జంగాలపల్లిలో వరుసగా మరణాలు సంభవిస్తున్నాయి. దీంతో గ్రామానికి కీడు సోకిందని గ్రామస్తులు చెబుతున్నారు. కేవలం 2 నెలల కాలంలో 20 మంది వరకు మరణించారని అంటున్నారు. చనిపోయిన వారంతా దెయ్యానికి బలయ్యారు నమ్ముతున్నారు.గ్రామానికి కీడు సోకిందని.. కీడు నివారణకు గ్రామ దేవతలకు, బొడ్రాయికి పూజలు చేయాలని చర్చించుకుంటున్నారు. ఇక్కడే ఉంటే మరణం తప్పదని భావిస్తున్న కొంతమంది ఊరి నుంచి విడిచివెళ్తున్నారు. ఇలా ఊరి విడిచి వెళ్తున్న వారిలో విద్యావంతులు కూడా ఉన్నారు. గ్రామం నుంచి ఎవరు ఆసుపత్రికి వెళ్లినా.. శవంగానే తిరిగి వస్తున్నారని ఆ ఊరి ప్రజలు చెబుతున్నారు.గతనెల రెండో వారం నుంచి ఇప్పటి వరకు గ్రామానికి చెందిన 20 మంది చనిపోయారని.. అక్కడి ప్రజలు చెబుతున్నారు. అందరూ జ్వరం బారిన పడి ప్రాణాలు వదిలేశారని అంటున్నారు.నాలుగైదు రోజులకు ఒకరు గ్రామంలో మృతి చెందుతున్నారని, ఏ క్షణంలో ఎవరి మరణ వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు.ఇంత జరుగుతున్నా తమ గ్రామానికి ఎవరూ రావడం లేదని ప్రజలు చెబుతున్నారు. 20 మంది చనిపోయినా మంత్రి సీతక్క ఇప్పటివరకు రాలేదని అంటున్నారు. అటు అధికారులు కూడా ఈ గ్రామంవైపు కన్నెత్తి చూడటం లేదని చెబుతున్నారు. జ్వరాలకు కారణం ఏంటనే దానిపై ఎవరూ



దృష్టిపెట్టడం లేదని.. అందుకే ఊరి విడిచి వెళ్లిపోతున్నట్టు చెబుతున్నారు.గ్రామంలో హెల్త్ క్యాంపు పెట్టి.. రక్త నమూనాలు సేకరించి జ్వరాలకు కారణం ఏంటో చెప్పాలని ములుగు జిల్లా ప్రజలు కోరుతున్నారు. లేకపోతే మూఢ నమ్మకాలతో జంగాలపల్లి గ్రామం ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించాల్సిన చేస్తున్నారు.

# లగచర్ల దాడి ఘటన.. ఇంకా పరారీలోనే కీలక నిందితుడు సురేష్.. ఎక్కడ ఉన్నాడు?

**హైదరాబాద్ :**వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి ఘటనపై దర్యాప్తు కొనసాగుతుంది. పోలీసులు మరో నలుగురిని రిమాండ్‌కు పంపారు. ప్రస్తుతం లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంటలో సాధారణ పరిస్థితులు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. శనివారం.. కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీని కలిసి.. అడిషనల్ డీజీ మహేష్ భగవత్ వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసులో కీలక నిందితుడు సురేష్ ఇంకా పరారీలోనే ఉన్నాడు. సురేష్ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతుంది.సురేష్ ఆచూకీ కనిపెట్టడం పోలీసులకు సవాల్‌గా మారింది. దాడి జరిగిన వెంటనే అతడు అజ్ఞాతంలోకి వెళ్లాడు. సురేష్ ఆచూకీని 5 రోజులు దాటినా కనిపెట్టలేకపోయారు. మహారాష్ట్రలోని పుణె ప్రాంతంలో ఉంటాడని ప్రచారం జరిగింది. ఇంకవైపు హైదరాబాద్‌లోనే రహస్య ప్రదేశంలో దాగి ఉంటాడని మరో ప్రచారం జరుగుతోంది.అతడిని పక్కా ప్రణాళిక ప్రకారం.. అజ్ఞాతంలోకి పంపించి.. సెల్‌ఫోన్ కూడా అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకొని ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అతడు పోలీసులకు దొరికితే చిక్కులు ఎదురవుతాయనే భావనతోనే దాచి ఉంటారనే అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అయ్యారు.
బాధితుల ఫిర్యాదు..ప్రభుత్వం తమ వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిందని.. బాధిత రైతు, గిరిజన కుటుంబాల సభ్యులు ఆరోపించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. మణిపుర్‌లో మహిళలపై దాడి జరిగితే రాహుల్ గాంధీ వెళ్లి పరామర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారని, లగచర్లకు కూడా ఆయన రావాలని డిమాండ్ చేశారు.
రాహుల్ గాంధీ తమ దగ్గరకు రాలేకపోతే.. అడ్రస్ ఇస్తే తామే అక్కడికి వెళ్లి రాహుల్‌కు సమస్యను వివరిస్తామన్నారు. కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని తాము ఖండిస్తున్నామని, సీఎం నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు గిరిజనుల భూమి మాత్రమే ఉందా అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు.గిరిజనుల భూములను దోచుకోవడం సరికాదన్నారు.
గిరిజనులపై పోలీసులు లైంగిక దాడులు చేశారని మహిళలు చెబుతున్నారని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కోరామని ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ వివరించారు.
బాధితులు ఇచ్చిన ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి లగచర్ల గ్రామాన్ని సందర్శిస్తామని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు.


## స్వేచ్ఛను హరించే వీడియోలను తొలగించండి



**హైదరాబాద్ :**హైదరాబాద్ ప్రజల హకులకు, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే వీడియోలను సోషల్ మీడియాలో పెట్టడం రాజ్యాంగాన్ని ఉల్లంఘిం చడమేనని హైకోర్టు తేల్చిచెప్పింది. అలాంటి వీడియోలను తొలగించాలని యూట్యూబ్ సంస్థను ఆదేశించింది. హైదరాబాద్‌లోని కోకాపేటకు చెందిన మొల్ల శివయ్యతోపాటు ఆయన భార్య, కుమారుడిపై బాచుపల్లికి చెందిన మురళీకృష్ణ దంపతులు 'మీమాంస విక్టి మ్స్' యూట్యూబ్ చానల్‌లో వీడియోలు పెట్టారు. తమ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉ న్న వీడియోలను తొలగించాలన్న విజ్ఞప్తి ని యూట్యూబ్ పట్టించుకోలేదని శివ య్య హైకోర్టును ఆశ్రయించడంతో జస్టిస్ శ్రవణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు.ఆ కంపెనీల అనుమతులు రద్దు చేస్తం: తుమ్మల ఆయిల్‌ఫెడ్‌తోపాటు ప్రైవేటు ఆయిల్‌పాం కంపెనీల పనితీరుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసహనం వ్యక్తంచేశారు. లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్‌పామ్ సాగు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదే తీరు కొనసాగితే కంపెనీలకు కేటాయించిన జిల్లాలను రద్దు చేస్తామని హెచ్చరించారు. శనివారం సచివాలయంలో ఆయిల్‌పామ్ సాగు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. 2024–25లో లక్ష ఎకరాల ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 25,470 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తయిందన్నారు. ఫిబ్రవరి నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే సంవత్సరం చివరికల్లా ప్రతి కంపెనీ ఫ్యాక్టరీ జోన్లలో ఆయిల్‌పామ్ గెలల ప్రాసెసింగ్ కర్మాగారాల ఏర్పాటు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## తెలంగాణ టెన్త్ విద్యార్థులకు అలర్ట్... పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

**హైదరాబాద్ :**తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు మరో కీలక అప్డేట్ వచ్చేసింది. పబ్లిక్ పరీక్షల ఫీజు గడువును పొడిగించారు. ఎలాంటి ఫైన్ లేకుండా నవంబర్ 28 తేదీ వరకు వరకు ఫీజు చెల్లించుకునే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్ష విభాగం ప్రకటన విడుదల చేసింది.తెలంగాణ టెన్త్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపుతెలంగాణ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు గడువును పొడిగించారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్ష విభాగం ప్రకటన విడుదల చేసింది. ముందుస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 18వ తేదీతో గడువు ముగిస్తుంది. అయితే ఈ తేదీని నవంబర్ 28వ తేదీ వరకు పొడిగించారు.మరోవైపు నిర్దేశించిన గడువు దాటితే రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు ఫీజు చెల్లించుకోవచ్చు. రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు ఫీజు చెల్లించవచ్చు. ఇక రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించుకునే అవకాశం ఉంటుంది .రెగ్యూలర్ విద్యార్థులు అన్ని పేపర్లకు కలిపి రూ. 125 ఫీజు చెల్లించాలి.మూడు పేపర్ల లోపు ఉంటే రూ. 110గా చెల్లించాలి. మూడు పేపర్ల కంటే ఎక్కువ బ్యాక్ లాగ్స్ ఉన్న విద్యార్థులు రూ. 125 చెల్లించాలి.ఒకేషనల్ విద్యార్థులు అదనంగా రూ. 60 చెల్లించాలి. వెబ్ సైట్ లోకి వెళ్లి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.ఆన్ లైన్ లో ఫీజు చెల్లింపు మరోవైపు ఫీజు చెల్లింపు ఇబ్బందులకు పరిష్కరించేలా ప్రభుత్వ పరీక్షల విభాగం చర్యలు చేపట్టింది. ఆన్ లైన్ లోనే పరీక్షల ఫీజును చెల్లించేలా ఆప్షన్ తీసుకొచ్చింది. పరీక్షల ఫీజు చెల్లించాలంటే విద్యార్థులు చదివే పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫీజు రుసుం కట్టాలి.ప్రధానోపాధ్యాయుడు లేదా పాఠశాలల సిబ్బంది బ్యాంకుకు వెళ్లి చలానా తీసేవారు. ఇదంతా కూడా పని భారంగా మారిపోయింది. ఈ సమస్యలకు చెక్ పెట్టేలా వెబ్ సైట్ లో ఆన్ లైన్ పేమెంట్ ఆప్షన్ తీసుకొచ్చారు. ప్రాధానోపాధ్యాయులకు కేటాయించే వివరాల ద్వారా లాగిన్ అవుతారు. నేరుగా ఆన్ లైన్ లోనే ఫీజు చెల్లిస్తారు. ఫీజు చెల్లించిన 24 గంటల్లోపు స్టేటస్ అప్డేట్ అవుతుంది. లింక్ పై క్లిక్ చేసి ప్రాసెస్ చేసుకోవాల్సి ఉంటుంది.ఫీజుల చెల్లింపుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేలా పరీక్షల విభాగం మరికొన్ని చర్యలను కూడా చేపట్టింది. జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించటంతో పాటు హెల్ప్ లైన్ నెంబర్లను కూడా తీసుకొచ్చింది.




## కొత్తగా భవన నిర్మాణం చేస్తున్నారా..! అయితే మీకోసమే ఈ గుడ్ న్యూస్

**హైదరాబాద్ :**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నూతన భవన నిర్మాణదారులకు జలమండలి గుడ్ న్యూస్ చెప్పింది. వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రం జారీ ప్రక్రియను సులభతరం చేసింది. వాటర్ ఫీజబిలిటి ధ్రువపత్రాలు జారీ చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. త్వరితగతిన పత్రాన్ని జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటుంది.నూతన భవన నిర్మాణదారులకు జలమండలి శుభవార్తనూతన భవన నిర్మాణదారులకు హైదరాబాద్ జలమండలి శుభవార్త చెప్పింది. కొత్తగా భవనాలు నిర్మించుకునే వారు జీహెచ్ఎంసీ అనుమతుల కోసం సమర్పించాల్సిన వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రాన్ని జారీ చేసే ప్రక్రియను జలమండలి సులభతరం చేసింది.
గ్రేటర్ పరిధిలోని నూతన భవనం నిర్మించాలంటే జీహెచ్ఎంసీ పర్మిషన్ తప్పనిసరి. ఆ పర్మిషన్ కోసం భవన యజమానులు విద్యుత్ ఫీజబిలిటీ తో పాటు జలమండలి జారీ చేసే వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రం సమర్పించాలి. గతంలో ఈ సర్టిఫికెట్స్ పొందాలంటే జలమండలి సర్కిల్ కార్యాలయాల్లో సీజీఎం జారీ చేసేవారు. వివిధ కారణాల రీత్యా ఈ ప్రక్రియలో జాప్యం జరిగేది. దీన్ని నివారించి, ఆ ప్రక్రియను సులభతరం చేయడానికి ధ్రువపత్రాల జారీని జలమండలి కేంద్ర కార్యాలయం నుంచే చేపట్టేలా మార్పులు చేశారు. ఇందుకోసం వాటర్ ఫీజబిలిటి ధ్రువపత్రాలు జారీ చేయడానికి జలమండలి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వినియోగదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ధ్రువపత్రాలు జారీ చేస్తుంది. ఈ ధ్రువపత్రాల కోసం




వినియోగదారులు ముందుగా సంబంధిత తమ దగ్గర్లోని సీజీఎంలకు దరఖాస్తులు సమర్పించాలి. వారు 6 రోజుల పాటు వాటిని పరిశీలించి.. ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్న కమిటీకి పంపిస్తుంది.సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు 30 రోజుల్లోగా సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుల్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నిర్దేశిత 5 రోజుల్లో (పని దినాలు) రెవెన్యూ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) ధ్రువపత్రాల్ని జారీ చేస్తారు. దీని వల్ల భవనాలు నిర్మించుకునే వాళ్లకు పని, ధ్రుపత్రాల విషయంలో ఆలస్యం జరగకుండా ఉంటుంది. ఈ కమిటీ ద్వారా ఈ నెలలో ఇప్పటికే 19 వాటర్ ఫీజబిలిటీ ధ్రువపత్రాల్ని జారీ చేశారు.స్పెషల్ డ్రైవ్ లో భాగస్వామ్యం కండి: జలమండలి మేనేజింగ్ డైరెక్టర్సీవరేజీ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దే యజ్ఞంలో నగర వాసులందరూ భాగస్వాములు కావాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. మురుగు నీటిలో కరగని వ్యర్థాలను వేయకూడదని సూచించారు. ఆసుపత్రులు, హెూటళ్లు, బేకరీలు, మాల్స్, తదితర వాణిజ్య, బహుళ అంతస్తు భవన సముదాయాల నిర్వాహకులు సిల్ట్ చాంబర్లు ఏర్పాటు చేసుకొని వాటిద్వారా సీవరేజ్ కనెక్షన్లను ప్రధాన డ్రై నేజీ పైప్ లైన్ కు అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. పైప్ లైన్ లోకి కరగని వ్యర్థాలు చేరక పోతే మురుగు నీటి ప్రవాహం సాఫీగా ఉంటుందన్నారు. సిల్ట్ ఛాంబర్లను తప్పని సరి చేశామన్న ఆయన... హైదరాబాద్ మనందరి సిటీ అని గుర్తు చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095- 9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..